


# లిటిల్ స్టార్

నెల్లుట్ల రమాదేవి

"మీకు వుత్తరం వచ్చింది మేష్టారూ" అన్న పోస్ట్‌మాన్ పిలుపుతో దొండ తీగెకు పందిరి సరిజేస్తున్న రామారావు పరుగు పరుగున నీళ్ళ తొట్టి దగ్గరికి వెళ్ళి చేతులు కడుక్కొని వచ్చి అతని చేతిలోంచి వుత్తరాన్ని అందుకున్నాడు

రెండు నిమిషాల్లో గబగబా వుత్తరాన్ని చదివేసిన రామారావు ముఖంలో సంతోషానికి అంతులేదు "జానకీ! జానకీ!" అంటూ తన ఆనందాన్నంతా ఆ పిలుపులో వ్యక్తం చేస్తూ వంటింట్లోకి వెళ్ళాడు

ఆ పూట వంట కోసం వంకాయలు తరుగుతున్న జానకి పొంగిపోతున్న భర్త ముఖం చూసి "ఏమిటండీ! అమ్మాయి దగ్గర్నుండి వుత్తరం వచ్చిందా?" అంది ముసిముసిగా నవ్వుతూ

"అమ్మ దొంగా! కొన్నైపు ఏడిపిద్దామని నేననుకుంటే కనిపెట్టేశావే! అన్నాడు రామారావు

ఇంతకీ ఏం విశేషాలు రాసిందో చెప్పరాదూ అలా వూరించక పోతే! అంది జానకి

స్వాతి పదహారో తారీఖున వస్తోందోయ్! రవి కూడా వస్తున్నాడు అతనికి ఢిల్లీలో ఎనిమిది నెలల పాటు ట్రైనింగుందట అమ్మాయిని ఇక్కడ దించేసి వెళ్తాడట స్వాతి పురుడు పోసుకునే వరకూ ఇక్కడే వుంటుంది "

అయ్యయ్యో! అప్పట్నుంచీ చెప్పరేమిటండీ!అమ్మాయి నీళ్ళోసుకుందా? పాపం! నెవిళ్ళతో ఎంత బాధ పడ్తోందో ఏమిటో ?కన్నతల్లిని . నేనేమో ఇంత దూరాన ఉన్నానాయె! ఏం తింటోందో ఏమో ! ఏదీ ఆ వుత్తరం ఇలా ఇవ్వండి! గబగబా అంది జానకి

"అమ్మమ్మ నవబోతున్నానని కంగారు ఎక్కువయ్యిందే? అమ్మాయి వచ్చి ఇక మన దగ్గరే వుంటుందిగా! ఏం కావాలో అడిగి మరీ చేసి పెట్టు సరేనా?" లాలనగా అన్నాడు రామారావు

ఏమిటో నండీ! ఒక్కగానొక్క పిల్ల ఎప్పుడయినా వెళ్ళి చూసొద్దామన్నా అది వుండేది బొంబాయి మహానగరమాయె కబురు తెలవాలన్నా కనీసం వారం రోజులు పడ్తుంది దగ్గరి సంబంధాలు చేయాలని పెద్దవాళ్ళు ఊరికే అన్నారా? కనీసం మన పిల్లల్ని మనం కళ్ళెదురుగా చూసుకోవడానికయినా వీలుంటుంది

"ఇక చాల్లే నీ ఛాదస్తం ఉద్యోగ రీత్యా అక్కడ వుండాల్సి వచ్చింది గానీ రవి మనకేమైనా కొత్తవాడా? వాళ్ళు దూరంగా వున్నా సంతోషంగా వున్నారనే తృప్తి చాలు గాద్గదికంగా అన్నాడు రామారావు

జానకి పమిట కొంగుతో కళ్ళు తుడుచుకుంది

"సర్లే! తర్వాత మాటాడుదాం ట్యూషన్‌కు పిల్లలు వచ్చినట్టున్నారు అంటూ బయటకి వెళ్ళాడు రామారావు

పిల్లలంటే ఎంతో ఇష్టపడే రామారావు జానకి దంపతులకి స్వాతి ఒక్కతే సంతానం అతి గారాబంగా కాకపోయినా స్వాతిని ముద్దుగానే పెంచారు రామారావు. స్కూల్ మేష్టరుగా పల్లెటూళ్ళో తిరిగినా స్వాతి చదువుకు ఏ మాత్రం ఆటంకం కలుగ నీయలేదు చివరకు రిటైరయ్యే ముందు ఇప్పుడుంటున్న వూళ్ళో స్థిరపడినా మరికొందరు అమ్మాయిల్తో కలిసి జట్కాలో రోజూ దగ్గరున్న సిటీలో కాలేజీకి వెళ్ళే ఏర్పాటు చేసి డిగ్రీ దాకా చదివించాడు ఎందరో విద్యార్థులకు రామారావు ఆదర్శ ఉపాధ్యాయుడు కాగా మరికొందరికి ఆర్థికంగా కూడా తనకు తోచిన సహాయం చేసేవాడు అలా సహాయం పొంది ఆ తరువాత స్కాలర్ షిప్‌లతో ఇంజనీరింగ్ చదివిన విద్యార్థే రవి రవికి తల్లి తండ్రి లేరు ఉన్న మేనమామ అంతంత మాత్రమే చదువులో అతని చురుకుదనాన్ని గ్రహించి రామారావు రవిని ప్రోత్సహించి సహాయం చేసాడు

ఇంజనీరింగ్ కాగానే ఉద్యోగం వచ్చిన రోజే రవి వచ్చి స్వాతిని పెళ్ళి చేసుకోవడానికి రామారావు అంగీకారం కోరాడు రామారావు సంతోషంగా ఒప్పుకున్నాడు జానకి మొదట అతనికి తల్లీతండ్రీ లేరని అభ్యంతర పెట్టినా తండ్రి కూతుళ్ళ ఇష్టాన్ని కాదనలేక పోయింది

రవికి బొంబేలో పోస్టింగ్ రావడంతో వాళ్ళిద్దరూ బొంబేకు వెళ్ళిపోయారు రవి స్వాతి ఇద్దరూ రామారావు జానకిలను తమతో వచ్చి వుండమన్నారు కానీ రామారావు అందుకు ఒప్పుకోలేదు ఆ ట్రాఫిక్ ఆ వేగం ఆ చప్పుళ్ళు పొద్దున లేస్తూనే దేనికో దానికి పరిగెత్తడాలూ ప్రశాంతత లోపించిన ఆ జీవితం ఇద్దరికీ నచ్చలేదు చివరి జీవితం ప్రశాంతంగా ఆ పల్లెటూళ్ళోనే గడపాలని వాళ్ళ కోరిక పైగా మొదట్నుంచి ఒకళ్ళకు పెట్టడమే తప్ప తీసుకునే అలవాటు లేని రామారావుకు కూతురు దగ్గర వుండాలంటే మనస్సు అంగీకరించలేదు

వాళ్ళ ఒంటరి జీవితంలో స్వాతి వచ్చి వున్న వారం పది రోజులే సందడి మళ్ళీ కూతురు వెళ్ళిపోగానే స్తబ్దత దిగులు ఆవరించుకుంటాయి వాళ్ళని కానీ ఏం చేస్తారు? కూతురుకు పెళ్ళి చేసాక భర్తతో వుండక తమ దగ్గర వుండాలంటే కుదురుతుందా?

జానకి,రామారావు ఆతృతగా చూస్తున్నపదహారో తారీఖు రానే వచ్చింది జానకి ఆ సరికే రకరకాల పిండి వంటలు తయారు చేసింది రామారావు సిటీకి వెళ్ళి రైల్లో వచ్చిన రవిని స్వాతిని రిసీవ్ చేసుకుని తీసుకొచ్చాడు ఆ మర్నాడే రవి వెళ్ళిపోయాడు స్వాతి వున్నన్ని రోజులూ కాలు కింద పెట్టకుండా అపురూపంగా చూసుకున్నారు రామారావు

దంపతులు నెలలు నిండగానే దగ్గర్లో వున్న ఎటీలో నర్సింగ్ హోమ్‌లో పండంటి మగబిడ్డను ప్రసవించింది స్వాతి

ఊళ్ళో వాళ్ళందరినీ పిల్చి వున్నంతలో బారసాల ఘనంగానే చేసారు రామారావు జానకిల కోరిక మీద స్వాతిని వుంచి రవి వెళ్ళిపోయాడు బాబు సంరక్షణ బారం అంతా జానకే చూసుకునేది పేరుకు స్వాతి తల్లే అయినా వాడికి స్నానం పోయడం బట్టలు మార్చడం నిద్ర పుచ్చడం లాంటి పనులన్నీ జానకి చేస్తే వాడిని ఎత్తుకుని తిప్పడం ఆడించడం రామారావు చేసేవాడు నాలుగు నెలలు దాటేసరికి బాబు బొద్దుగా తయారయాడు రామారావును గుర్తుపట్టి నవ్వడం జానకిని చూడగానే కేరింతలు కొట్టి చేతులు చాపడం చేయసాగాడు అయిదో నెల రాగానే రవి వచ్చాడు స్వాతిని తీసుకెళ్ళడానికి

ఇదివరకు మిమ్మల్నిద్దర్నీ చూడకుండా వుంటామా అనుకునే వాళ్ళం ఇప్పుడు వీడిని చూడకుండా ఎలా వుండాలి రవీ' అన్నాడు రామారావు ఊయల్లో పడుకున్న బాబుకేసే తదేకంగా చూస్తూ

మీ అభిమానం ప్రేమ నాకు తెలియందా మామయ్యా' మీరు మా దగ్గరికి రారు మేము వచ్చి ఇక్కడ వుండలేం' ఎలా మరి?

పోనీలే బాబూ' వుత్తరాలు రెగ్యులర్‌గా రాస్తూ వుండండి'

రాయకుండా వుంటామా నాన్నా' అంది స్వాతి

జానకి బాబుని వదల్లేక వదిలింది వాళ్ళు వెళ్ళిపోయాక నెల్రోజుల వరకూ మామూలు మనుషులు కాలేక పోయారిద్దరూ స్వాతి వుత్తరాల్లో వాడి గురించి రాసినప్పుడల్లా బాబును చూడలేక పోతున్నామనే బెంగ కలిగేది వాళ్ళకు

ఓ రోజు స్వాతి దగ్గర్నుంచి ఓ వుత్తరం వచ్చింది దాని సారాంశం ఏమిటంటే తను బాబు పుట్టక ముందు అప్లైచేసిన ఉద్యోగం వచ్చిందనీ బొంబే లాంటి మహానగరంలో బార్యాభర్తలిద్దరూ సంపాదిస్తే తప్ప బ్రతకడం కష్టం పైగా మంచి వుద్యోగం వదులుకుంటే మళ్ళీ దొరకదనీ కన్నతల్లిగా బాబును కేర్ సెంటర్లో చేర్పించడానికి మనసొప్పడం లేదనీ బాబుని తీసుకు వస్తాననీనూ

ఉత్తరం చదివి నవ్వుతున్నాడు రామారావు తల్లినీ బిడ్డనూ దూరం చేస్తున్న ఈ నాటి నాగరికతను చూసి విచారించాలో ఆ విదంగానయినా బాబును దగ్గరగా వుంచుకోవచ్చని సంతోషించాలో అర్థం కాలేదు ఆయనకు

స్వాతి రవి ఇద్దరూ వచ్చి బాబును దింపేసి నాలుగు రోజులుండి విడవలేక విడిచి వెళ్ళారు వాళ్ళ బాద చూస్తుంటే రామారావు జానకిలకు కూడా బాధ కల్గింది పది రోజుల్లో బాబు తల్లిని కొద్దిగా మరిచి జానకికి చేరువయ్యాడు

మూడు నెలలకోసారి సెలవు దొరికినప్పుడు స్వాతి వచ్చి బాబును చూసి వెళ్ళేది అప్పుడప్పుడూ రవి కూడా వచ్చి వెళ్ళేవాడు బాబు జానకిని అమ్మా అని స్వాతిని మమ్మీ అని పిలవడం అలవాటు చేసుకున్నాడు

* * * *

గేటు తీసుకుని పూల మొక్కల మద్య నించి నడిచి వస్తున్న స్వాతిని చూడగానే గబగబా ఎదురు వెళ్ళి బ్యాగు అందుకుంది జానకి

ఇదేమిటే' ఉత్తరం ముక్కైనా రాయకుండా వచ్చావు? ఓ కార్డు రాస్తే నాన్నగారు స్టేషన్‌కు వచ్చేవారుగా' అంది గబగబా

సడెన్‌గా చూడాలన్పించి వచ్చానమ్మా' ఉత్తరం రాసే వ్యవది లేకపోయింది అంది స్వాతి జవాబుగా

ముందు గదిలో బొమ్మలన్నీ చుట్టూ పెట్టుకుని ఆడుతున్న బాబు తలెత్తి జానకిని చూసి అమ్మా' చిన్న కారు చూలు ఎత్తపోతుందో' అన్నాడు వెనుకనున్న స్వాతిని చూడకుండా

నానీ' ఇదిగో – మీ మమ్మీ వచ్చింది చూద్దూ గానీ రా' అని పిల్చింది జానకి

వాడు బొమ్మల మధ్య నించి లేచి వచ్చి స్వాతిని చూడగానే సిగ్గుగా జానకి కుచ్చెళ్ళలో తల దాచుకున్నాడు

ఇలారా నాన్నా' చూడు నీ కోసం ఏం తెచ్చానో' అంటూ స్వాతి తను తెచ్చిన బ్యాగులోంచి బొమ్మలూ బిస్కట్లూ బయటికి తీసింది

అయినా బాబు జానకి దగ్గర్నుంచి అంగుళం కూడా కదల్లేదు స్వాతిని మధ్య మధ్య చూసినా వాడికి ఆమె దగ్గర ఎక్కువ చనువు లేదు

మమ్మి పిలుస్తోంది వెళ్ళు నాన్నా' అదిగో నీ కోసం చాక్లెట్ తెచ్చింది చూడు' అంది జానకి

స్వాతి రెండు సార్లు పిల్చిన మీదట వాడు వెళ్ళి క్యాడ్ బరీస్ చాక్లెట్ అందుకుని తాంకూ అన్నాడు ముద్దుగా వాడి బుగ్గలు రెండూ ముద్దు పెట్టుకుని ఎత్తుకుంది స్వాతి

స్వాతీ! స్నానం చేసిరా! అన్నం వడ్డిస్తాను మీ నాన్నగారు వచ్చే వేళయ్యింది అని జానకి అంటూండగానే రామారావు బయటి నుంచి వచ్చాడు

అరె' స్వాతీ! ఎప్పుడొచ్చావమ్మా? కబురయినా చేయలేదే? రవి రాలేదా? అన్నాడు రామారావు

ఆయనకు లీవ్ దొరకలేదు నాన్నా! మిమ్మల్ని చూడాలనిపించి నేనే వచ్చాను అంది స్వాతి

భోజనాల దగ్గర బాబుకి చిన్నపీట చిన్న కంచం చిన్న చెంబు పెడితే చూసి నవ్వింది స్వాతి

అమ్మా! నాకు పప్పేచి అన్నం పెట్టు అన్నాడు బాబు జానకి నుద్దేశించి

ఈ రోజు పప్పు లేదు నాన్నా' మరే! పెరుగన్నం తింటావుగా? మా బాబు బంగారు కొండ అంటూ బుజ్జగించింది జానకి

అదేమిటి జానకీ' వాడికి పప్పెందుకు వండలేదు? అన్నాడు రామారావు


గురవయ్య కొట్లో లేదటండీ' ఇవాళ వస్తుందన్నాట్ట! అంది జానకి


పోనీలే నాన్నా' ఒక్కరోజు లేకపోతే ఏమయింది వాడికి? అంది స్వాతి

అలాగనకమ్మా' వాడు సంతృప్తిగా తినకపోయినా ఏదైనా నలతగా వున్నా మాకు అన్నం సయించదు ముందు అన్నాడు రామారావు

భోజనాలయ్యాక స్వాతి ఏదో పుస్తకం పట్టుకుని కూచుంటే జానకి కొంగు పర్చుకుని కాసేపు పడుకుంది బాబు రామారావు పైకెక్కి గుర్రం ఆట ఆడాడు కాసేపు ఆ తరువాత దాగుడు మూతలాట ఆడాడు నాలుగ్గంటలకు రామారావు మొక్కలకు నీళ్ళు పెడుతుంటే కూడా బాబు వెళ్ళాడు

అమ్మా! నేను నీళ్ళు పెడతాను చూద్దూ రా'






## వాగ్దానాలు

"వాగ్దానాలు చాలా సందర్భాలలో కానవస్తాయి. ఇవి చాలావరకూ స్వప్రయోజనాలకే ఉపయోగించ బడడం జరుగుతుంది. స్వార్థపరులు కొందరికి ఇది ఒక వృత్తి. ఉద్యోగాన్వేషియై తిరుగుతున్న వారిని కనిపెట్టిన స్వార్థ పరులు "మీకు మంచి ఉద్యోగం ఇప్పిస్తాము. ఆ అధికారులతో మంచి పరిచయం ఉంది. అయితే, వారు స్వయంగా ధనాన్నపేక్షించరు. సన్నిహితుల ద్వారా, రహస్యంగా కొంత ముట్ట జెప్పితే పని వెంటనే జరుగు తుంది" అని చెప్పి నమ్మించి, కొంత డబ్బు వసూలు చేసి, అలాటి డబ్బుతో జీవయాత్ర సాగిస్తారు. వాస్తవానికి వారికి అధికారుల పరిచయం ఉండనే ఉండదు. తర్వాత "ఇదిగో, అదిగో" అంటూ కాలయాపన చేసి, ఆ తర్వాత మధ్యవర్తి పయి మోసాన్ని ఆరోపించి, వానిని నానా తిట్లు తిట్టి చల్లగా తప్పుకుంటారు. కొందరు అధికారులపైనే మోసాన్ని ఆరోపించి, ద్రోహం చేసినట్లు తెలుపుతారు.

పదవుల కోసం, అధికారం కోసం పాకులాడుతూ ఎన్నికలలో నిలిచి, వేదిక పైకెక్కి, "మేం అధికారంలోకి వస్తే ఎన్నో విధాలుగా ప్రజలకు సౌకర్యాలు కలిగిస్తా"మని ఎన్నికలలో నెగ్గిన తర్వాత తాము చేసిన వాగ్దానాలను పూర్తిగా మరచి పోతారు.

పరీక్షలకు వ్రాసి, ప్యాసవడానికి మార్గాలను అన్వేషిస్తున్న మంద బుద్ధులను– ధనం వ్యయం చెయ్యగల వారిని కనిపెట్టి, ఎగ్జామినరు తమకు మిత్రుడనీ, కొంత డబ్బు యిస్తే మార్కులు వేసి ప్యాసు చేయిస్తాడనీ గట్టిగా నమ్మించి, డబ్బు వసూలు చేసి, మాయమవుతారు. ఇలాటి ఏంకా ఎన్నో ఉండవచ్చు.

స్వార్థంలేక పరోపకారమే ప్రధానంగా గల కొందరు, తాము చేసిన వాగ్దానాలను సఫలం చెయ్యడానికి ఎన్ని శ్రమలయినా పడిసాధించేవారూ ఉన్నారు. కాని, అలాటివారు నూటికీ, కోటికీ ఒక్కరు కాన వస్తారు. స్వార్థపరు లెవ్వరో. మాట నిలబెట్టుకొని, వాగ్దానాన్ని సఫలం చేసే వారెవ్వరో తెలుసుకోవటం కష్టం. అందువల్ల వాగ్దానాలు నమ్మి మనం మన ప్రయత్నంలో ఎంతమాత్రం అశ్రద్ధ చూపకూడదు. ప్రయత్నం విఫలమైనప్పుడు నిరుత్సాహపడక, తిరిగి ప్రయత్నం కొనసాగించడమే మేలు. మనోధైర్యం ఉంటే ప్రయత్నంలో అశ్రద్ధ ఉండదు.

– బులుసు వేంకటరమణయ్య

మమ్మి– నువ్వు కూలా రా!" అంటూ పిల్చాడు

జానకి చేస్తున్న పనాప వచ్చి బాబును చూస్తూ రోజూ ఇంతేనే స్వాతీ! ఎన్ని ముద్దులు చేస్తాడో చిన్న కొంఢ ఇంతున్నాడు గానీ పొట్ట నిండా బుద్ధులే అని పరవశంగా చెప్తోంది

చిన్ని కృష్ణుని లీలలు వర్ణించి చెప్తున్న యశోదలా అనిపించింది జానకి స్వాతికి

రాత్రి కాగానే ముగ్గురూ ఆరుబయట మంచాలు వేసుకున్నారు

మమ్మికి నువ్వు నేర్చుకున్నవి వినిపించరా నాన్నా! అని రామారావు అనగానే స్వాతి బాబుని ఎల్చింది

వాడు వచ్చి స్వాతి మంచంలో కూర్చోకుండా ఛెంగున రామారావు ఒళ్ళో కూర్చున్నాడు

తాతయ్యా! నీ దద్దరే కూచుంటా అన్నాడు

మరి నీకొచ్చినవన్నీ చెప్పు

ఏం తెప్పను? జానీ జానీ తెప్పనా?

ఊఁ

జానీ జానీ వాట్ పప్పా! ఈటింగ్ షుగర్ నో పప్పా ఓపెన్ యువర్ మౌత్ హాఁ హాఁ హాఁ!

తర్వాత

చందమామ రావే జాబిల్లి రావే కొండెక్కి రావే వచ్చీ రాని మాటల్తో ముద్దుగా అప్పజెపుతున్నాడు బాబు

స్వాతికి తను చెప్పాలనుకున్నది ఎలా చెప్పాలో అర్థం కాకుండా వుంది బాబుకు మూడు సంవత్సరాలు వెళ్ళాయి ఇక తనతో తీసికెళ్ళి బాంబేలో మంచి కాన్వెంట్‌లో వేద్దామని వచ్చింది తను కానీ ఇక్కడికి వచ్చాక తెలిసింది వాడి జీవితం తన తల్లి దండ్రులతో ఎంతగా ముడిపడి వుందో! వాడు ఒక్క పూట అన్నం తినకపోతే తల్లడిల్లే అమ్మా నాన్నా వాడిని పూర్తిగా ఇక్కడి నుంచి తీసికెళితే ఎలా వుంటారు? అయినా వాడితో వాళ్ళకు ఈ అనుబంధం ఏర్పడడానికి కారణం తనే ముందు నించీ బాబు తన దగ్గరుంటే ఎలా ఉండేదో? తనే తన అవసరం కొద్దీ బాబుని బాగా చూసేవాళ్ళు వుండాలనీ ఇక్కడ వుంచి ఇప్పుడు తీసుకెళ్ళాలనుకోవడం ఏం బావ్యం? ఈ వృద్ధాప్యంలో బాబును చూసుకుని బ్రతుకుతున్న తన తల్లిదండ్రులు వాడు దూరం అయితే తట్టుకుంటారా?

స్వాతీ! వింటున్నావమ్మా వీడి మాటలు? అన్న తండ్రి మాటలకు తెప్పరిల్లి చూసింది స్వాతి

చిత్తి చిలకమ్మా! అమ్మ కొత్తిందా? అంటూ పాడుతున్న బాబు జానకి కేసి తిరిగి అమ్మా! నువ్వు నన్ను కొత్తవు గదమ్మా అంటున్నాడు

వీడివన్నీ బాగానే నేర్చుకున్నాడు గదమ్మా! ఎవరు నేర్పారివన్నీ? అంది స్వాతి కుతూహలంగా

ఇంకెవరు? నేనూ నాన్నే! వాడు ఎది రాకపోయినా మీ మమ్మి మమ్మల్ని తిట్టుకుంటుందిరా బాబూ అంటారు మీ నాన్న అలాగని తెలుగుఁ ఇంగ్లీషుఁ రెండూ నేర్పుతున్నాం అంది జానకి

బలేవారే! నేనెందుకు తిడ్తాను నాన్నా! అంది స్వాతి అలాగని కాదు తల్లీ! నువ్వు మాకిచ్చిన వరమమ్మా వీడు! వృద్ధాప్యంలో మనమల కోసం ఎందుకు తపిస్తారో నాకిప్పుడు అర్థమవుతోంది వీడే లేకపోతే మా జీవితాల్లో సంతోషం సందడీ ఏవీ? వీడిని ఇక్కడ ఉంచినందుకు నువ్వెన్నడూ తప్పు చేసాననుకోకూడదని నా ఉద్దేశ్యం అందుకే వీడికి బాగా చదువు చెప్పించాలని నా ఆశ ఆశయం కూడానూ అన్నాడు రామారావు బాబు తలపై ముద్దు పెట్టుకుంటూ

తాతయ్యా! టింకిల్ టింకిల్ చదవనా? అడిగాడు బాబు

చదూ నాన్నా!

టింకిల్ టింకిల్ లిటిల్ స్టార్

హవ్వయి వండర్ వాత్యూ ఆర్ చదువుతున్నాడు బాబు

ఈ లిటిల్ స్టార్‌ని మీ నుంచి దూరం చేసే ధైర్యం నాకు లేదు నాన్నా! అనుకుంది స్వాతి మనసులో